**Namaste Telangana**

# మరో 15 వేల ఉద్యోగాల భర్తీ

- సాకారమవుతున్న ఉద్యోగ స్వప్నం
- లక్ష ఉద్యోగాల్లో 23,041 కొలువుల భర్తీ
- ఒక్కో శాఖను వడపోసి గ్రీన్‌సిగ్నల్ ఇస్తున్న సీఎం




హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

తెలంగాణ యువత కలలు నిజమవుతున్నాయి. నూతన రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ బాలారిష్టాలు అధిగమించి ఉద్యోగాల నియామక ప్రక్రియలో వేగం పెంచింది. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో నియామక పత్రాలు అందిన, అందే దశలో ఉన్న ఉద్యోగాల సంఖ్య 23,041కి చేరింది. త్వరలో మరో 15వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో పదివేలకు పైగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను టీఎస్‌పీఎస్సీ చేపట్టనుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో లక్ష ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు రెండేండ్ల సమయంలోనే పాతిక వేల ఉద్యోగాల భర్తీని కొలిక్కి తెచ్చారు. ఆదరాబాదరా నిర్ణయాలు కాకుండా..ఒక్కో శాఖను వడపోస్తూ ఉద్యోగ ఖాళీలు నిర్ధారిస్తూ నియామకాలకు పచ్చజెండా ఊపుతున్నారు. ఇచ్చే ప్రతి ఉద్యోగం రాష్ట్ర ప్రగతికి దోహదపడేలా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.

**వివిధ శాఖల్లో..**

రాష్ట్రంలో ఇప్పటిదాకా రాష్ట్ర ఆర్థిక శాఖ, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, నీటిపారుదల, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఉద్యానవనం, ఆర్టీఏ, పట్టణాభివృద్ధి తదితర శాఖలతో పాటు జలమండలి, సింగరేణి సంస్థల్లో కూడా ఉద్యోగాల నియామకాలు జరిగాయి. హోంశాఖలో 10వేల ఉద్యోగాల నియామకాల ప్రక్రియ

(మిగతా 8వ పేజీలో)

# మరో 15 వేల ఉద్యోగాల భర్తీ

(మొదటి పేజీ తరువాయి)

తుది దశలో ఉన్నది. వైద్యారోగ్య, పురపాలక, వ్యవసాయ, భూగర్భజలవనరులు, విద్యాశాఖ, ఎక్సైజ్, అటవీ శాఖలతో పాటు కాలుష్య నివారణ మండలి, జీహెచ్ఎంసీ, గ్రూప్ 1, 2 తదితర ఉద్యోగాలు కలిపి మరో 15వేల ఉద్యోగాల భర్తీ జరుగనున్నది.

**విద్యుత్ శాఖ..**

తెలంగాణ ప్రభుత్వం తొలినుంచి విద్యుత్‌శాఖకు అధిక ప్రాధాన్యమిచ్చింది. ఏపీతో ఉద్యోగాల విషయంలో పేచీలు ఉన్నా రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని మొత్తం 2,482 ఖాళీలను భర్తీ చేసింది. జెన్‌కో, ట్రాన్స్‌కో పరిధిలోని మొత్తం 1154 అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులు డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ క్యాటగిరీలో భర్తీ చేసింది. 1,175 కాంట్రాక్టు జూనియర్ లైన్‌మెన్‌లను క్రమబద్ధీకరించింది. 150 ఎల్డీసీ, బ్యాక్‌లాగ్, కారుణ్య నియామకాల భర్తీ పూర్తి చేసింది. ఎస్పీడీసీఎల్ పరిధిలో 153 సబ్ ఇంజినీర్ పోస్టులు, జెన్‌కోలో 42 కెమిస్ట్ పోస్టుల నియామక ప్రక్రియ తుది దశలో ఉంది. 10 జూనియర్ అసిస్టెంట్, 11 అసిస్టెంట్ మేనేజర్ పోస్టులకు ప్రకటన రానున్నది.

**సిరుల సింగరేణి...**

మొట్టమొదట ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా 2700 డిపెండెంట్ పోస్టులను భర్తీ చేసింది. వీటితో పాటు 2915 పోస్టులను ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ కింద భర్తీ చేసింది. ప్రస్తుతం 242 పోస్టులకు, మరో తొమ్మిది సెక్యూరిటీ ఆఫీసర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయి భర్తీ ప్రక్రియ సాగుతున్నది. నియామకాల ప్రక్రియ వల్ల 5,615 కుటుంబాల్లో ఆనందం నిండింది.

**హోంశాఖలో భారీ ప్రక్రియ..**

రాష్ట్రం ఏర్పాటైన తర్వాత శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం ఆ మేరకు భారీ నియామకాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటివరకు 548 ఎస్సై పోస్టులు, 9600 కానిస్టేబుల్ పోస్టులకు ప్రకటన విడుదల చేసి శరీర ధారుఢ్య పరీక్షలు పూర్తిచేసింది. ఇతర పరీక్షలు పూర్తిచేసి నియామకాల దిశగా అడుగులు వేస్తున్నది.

**నిజంగా పబ్లిక్ సర్వీసే !**

ఉమ్మడి రాష్ట్రంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ పైరవీకారుల స్వర్గంగా ఉండేది. నియామకాల్లో భారీ అవకతవకలు జరిగేవి. నియామకాల ప్రక్రియ ఏండ్ల తరబడి కొనసాగేది. న్యాయస్థానాల్లో కేసులు ఆనవాయితీగా ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పడిన తర్వాత అంతా మారిపోయింది. 2014 ఆగస్టులో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ)కు ఘంటా చక్రపాణి నేతృత్వంలో ఉద్యమకారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, సామాజిక వేత్తలు, విద్యావేత్తలను సభ్యులుగా నియమించింది. కొత్త కమిషన్ అనేక విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ఉద్యోగ సమాచారాన్ని సెల్‌ఫోన్‌కు అందించే వన్‌టైం రిజిస్ట్రేషన్(ఓటీఆర్), బయోమెట్రిక్ విధానం, ఆన్‌లైన్ పరీక్షలతో దేశం దృష్టిని ఆకర్షించింది. దేశంలోనే మొట్టమొదటిసారిగా 30వేలమందికి పైగా అభ్యర్థులకు ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహించి సత్తాను చాటుకుంది. విడుదలైన మొత్తం 24 నోటిఫికేషన్‌లలో 22 పరీక్షలను ఆన్‌లైన్‌లోనే పూర్తిచేసింది. తెలంగాణ చరిత్ర సంస్కృతికి సిలబస్‌లో పెద్దపీట వేసింది. ఐటీని అత్యుత్తమంగా ఉపయోగించుకుంటున్నందుకు అవార్డులు కూడా దక్కాయి.

### ఉద్యోగాల భర్తీ సాగిందిలా....

- జూలై 2015 నుంచి ఈ ఏడాది జూలై వరకు విడుదలైన నోటిఫికేషన్లు 24
- 22 నోటిఫికేషన్లకు ఆన్‌లైన్ పరీక్షలు, ఐదు పరీక్షలు ఆఫ్‌లైన్‌లో పూర్తి
- భర్తీ చేసిన ఉద్యోగాలు(కోర్టు కేసులతో సహా) – 3986
- ఫలితాలు వెలువడాల్సినవి – 811 = మొత్తం 4,797
- భర్తీకి సిద్ధంగా ఉన్న ఉద్యోగాలు – 10,362

### టీఎస్‌పీఎస్సీ భర్తీ చేసిన ఖాళీల వివరాలు

| ఉద్యోగం పేరు | ఖాళీలు |
|---|---|
| 1. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(సివిల్) | 931 |
| 2. అసిస్టెంట్ ఇంజినీర్స్(సివిల్&మెకానికల్) | 1058 |
| 3. హార్టికల్చర్ ఆఫీసర్(కోర్ట్ కేస్ పెండింగ్) | 75 |
| 4. అగ్రికల్చర్ ఆఫీసర్ (కోర్ట్ కేస్ పెండింగ్) | 120 |
| 5. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(మెకానికల్) | 16 |
| 6. మేనేజర్ (ఇంజినీరింగ్–వాటర్‌బోర్డ్ | 146 |
| 7. అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ | 45 |
| 8. అసిస్టెంట్ (ఫైనాన్స్&అకౌంట్స్–వాటర్‌బోర్డ్) | 115 |
| 9. టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఆపరేటర్స్ | 123 |
| 10. డిప్యూటీ జనరల్ మేనేజర్ | 2 |
| 11. టెక్నీషియన్ గ్రేడ్ 2 (వివిధ క్యాటగిరీలు) | 44 |
| 12. అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్(కోర్ట్ కేస్ పెండింగ్) | 311 |
| 13. అగ్రికల్చర్ ఆఫీసర్ (కోర్ట్ కేస్ పెండింగ్) | 1000 |
| **మొత్తం** | **3986** |

### త్వరలో రానున్న నోటిఫికేషన్లు

| పోస్టులు | ఖాళీలు |
|---|---|
| 1. వైద్యారోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్లు | 50 |
| 2. పురపాలక శాఖలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు | 35 |
| 3. ప్రజారోగ్య శాఖలో క్యాడ్ ఆపరేటర్ | 59 |
| 4. జీహెచ్ఎంసీలో బిల్ కలెక్టరు | 124 |
| 5. రోడ్లు, భవనాలు శాఖలో డ్రాఫ్ట్‌మన్ గ్రేడ్ 3 | 58 |
| 6. ఆరోగ్య శాఖలో అసిస్టెంట్ ఇంజినీర్లు | 47 |
| 7. గ్రూప్ 1 మున్సిపల్ కమిషనరు | 59 |
| ఎంపీడీవోలు | 23 |
| 8. గ్రూప్ 2 (439+597) | 1036 |
| 9. భూగర్భజలవనరుల శాఖలో ఏఈఈ (మెకానికల్) | 1 |
| 10. భూగర్భజలవనరుల శాఖలో ఏఈఈ (సివిల్) | 10 |
| 11. గురుకులాల పరిధిలో వివిధ పోస్టులు | 4238 |
| 12. రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్‌లో వివిధ పోస్టులు | 79 |
| 13. విద్యాశాఖలోని పలు పోస్టులు | 86 |
| 14. వ్యవసాయశాఖ | 72 |
| 15. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్ | 65 |
| 16. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ | 349 |
| 17. డైరెక్టర్ ఆఫ్ హెల్త్&ఫ్యామిలీ వెల్ఫేర్ | 1179 |
| 18. తెలంగాణ వైద్యవిధాన పరిషత్ | 590 |
| 19. అటవీశాఖ | 2232 |
| **మొత్తం** | **10,362** |